వాడన్నాడు- "ఎలాగ కేముంది? నువ్వు దాన్ని కోరుకున్నావనగానే నీకది ఎలాగైనా బహుమతి ఇద్దామనుకున్నాను. కాని లక్ష్మి వారం ఉదయం నేను అర్జంటుగా వాల్తేరు వెళ్ళవలసి వచ్చింది. అందుకని మా మేనమామకి ఆ పెట్టె గురించి చెప్పి ఎంత ఖరీదైనాసరే తీసికోమని చెప్పాను. తీరా ఎవడో కుర్రాడు ఆ పెట్టికోసం పైపాట పాడ్డం మొదలుపెట్టేట్ట. మా మేనమామకి నేనంటే ప్రాణం. అదీకాక ఆ పెట్టె చాలా అవసరం అని చెప్పాను. అంచేత ఆయన కొంచెం ఖరీదైనా కొన్నారు."

నాకు నవ్వాగలేదు. విరగపడి నవ్వసాగాను కట్టలు తెంచుకుని.

ఈ నవ్వుకి మా ప్రకాశం పరిగెట్టుకొచ్చి "ఏమిటన్నయ్యా? అది" అని అడిగాడు. నూర్యానికి వాణ్ణి చూపుతూ నానవ్వుకి కారణం తెలియక తెల్లబోతున్నవాడికి సమాధానంగా "ఆ కుర్రాడు వీడేరా" అని చెప్పి జరిగిన కథ అంతా వాళ్ళకి విడమరచి చెప్పాను. అలాగ ఆ పెట్టిమాస్నేహానికిదృష్టాంతంగానిలచిపోయింది.

కథ అంతా విని లలిత అన్నది- "మీ స్నేహానికి పరీక్ష అయిందన్నమాట!"

"అవును. ఎవ్వరికీ ఓటమిలేని పరీక్ష" అన్నాను సాలోచనగా.

---

# విలేఖరుల స్వాతంత్ర్యం

26-1-51

సత్యమూర్తి

చదువుకున్నా ఉద్యోగం దొరకని రోజులివి. అందుకే పెండ్లి చేసుకోవడంలో ముఖ్యంగా ఆలోచించి చేసుకొంటున్నారు యువక విద్యార్థులు. ఆడ పిల్లల్ని కన్న తండ్రులంటారు: వేలకొలది కట్నాలు ఎక్కడిచ్చి పెండ్లిళ్లు చెయ్యగలం అని. నాగరిక జీవనానికి అలవాటు పడి తిండిమాట ఎలావున్నా మడత బట్టలు వేసుకొని కనీసం సాయం సమయాల్లో సినీమా రోడ్లంట తిరగవలసిన యీ రోజుల్లో విద్యార్థి దశానంతరం ఉద్యోగం చెయ్యక పోయినా ఫరవాలేదుగానికట్నాలైనాఎక్కువ పుచ్చుకొనకపోతే ఎలా చెప్పండి? ఇద్దరు పెద్ద మనుష్యులు కలుసుకున్నచోట యిప్పటి కాలేజీ విద్యార్థుల ప్రసంగం ముఖ్యంగా వస్తూంటుంది. "వాళ్లు సినీమాలూ సిగరెట్లూ మరిగారండీ! ఏదో చదువుకున్న వాళ్ళని అనడమేగాని వీళ్ళ కంటే వ్యవసాయం చేసుకొనేవాడు మేలుసుమండీ" అంటాడు ఓ తలపాగా పెద్దమనిషి. మరామాత్రం దానికి చదువుకున్నవాడికే తమ పిల్లల్నివ్వాలని కుతూహలం ఎందుకు చెప్పండి? వెనకటికి శాప విమోచనార్థం ఏడు జన్మాలలో హరిభక్తులం కావడంకంటే మూడు జన్మల్లో హరికి విరోధుల మౌతామన్నారుట. అలాగ యువక విద్యార్థులకు విరోధభావంగానే నడచి జామాతలను చేసుకోడం సులువని గ్రహించారేమో పెద్దలు!

బారుగా కఠినంగా మసలుకోడం మంచిది కాదని, కాబోయే మామగార్లకు, రెండు మార్గాలు చూపించి మీ యిష్టం వచ్చిన మార్గాన్ని అనుసరించమన్నారు. పెద్ద కట్నం ఇచ్చి పెండ్లయినా చెయ్యాలి లేదా ఉద్యోగం ఇప్పించే బాధ్యతనైనా పైన వేసుకోవాలి. ఉద్యోగం ఇప్పించే బాధ్యత అన్న చట్టాన్ని ఆధారంగా చేసుకొని యమ్. ఎల్. ఏ.లు మంచిరకం విద్యార్థుల నందరనూ ఏరుకున్నారు. ఈ ఉద్యమంలో నాకూ స్థానం లభించింది. నేరుగా యమ్. ఎల్. ఏ. గారు కాకపోయినా వారి దగ్గరబంధు వొకాయన పిల్లనిచ్చి పెండ్లి చేశాడు. ఉద్యోగం ఇప్పించే బాధ్యుత సెక్షను రెండు క్రింద నా వివాహం జరిగింది. ఉద్యోగం ఇప్పించే బాధ్యత నేరుగా తనపై వేసుకోవడం సెక్షను ఒకటి క్రింద వస్తుంది. ఉద్యోగం ఇప్పించగల వాళ్లు మా దగ్గరవాళ్లు అన్నది సెక్షను రెండు క్రింద వస్తుంది. అందుకే నా

26-1-71

దకులు. వారి తీక్షణ దృక్కులనుండి తప్పించుకొనే భాగ్యం లభించిందికదా అని స్వామిగారి సన్నిధికి వెళ్ళిపోయాను. స్వామిగారు నా చేతులో వున్న కాగితాన్ని తీసుకొని వార్త చదివి——

"ఏమండీ యిలాంటి అనాగరిక వార్తలు మీరెప్పుడైనా పేపర్లలో చదివారా?"

"లేదండీ. మొన్న మార్చాంతం దాకా కాలేజీ విద్యార్థిగానే వున్నాను. వేసంగి సెలవలలో పెండ్లి చేసుకున్నాను. దాని ఫలితంగా విలేఖరి నయ్యాను. ఇక నాకు పత్రికలు వార్తలు చదవడానికి తీరుబాటు ఎక్కడుంది చెప్పండి."

"అదీ, అలా చెప్పండి! విద్యార్థి జీవనం ముగిసిన పిదప కనీసం ఒక్క సంవత్సరమైనా ఖాళీగా వుంటే ఉద్యోగం కోసరం వెదుకులాడే సందర్భంలో పేపరు పరిచయం ఏర్పడి వుండేది. అప్పుడు చక్కగా మీ విధ్యుక్త ధర్మాన్ని నిర్వర్తించుకొని ఉండేవారు."

"దానికేంగాని ఉన్నదున్నట్లు చెబుతూంటే వార్తాచిత్రణ బాగుండలేదంటారు, ఇందులో అంతరార్థం ఏమిటండీ?"

"అదిగో అదే మీలో వున్న లోటు. చూసింది చూచినట్లు, విన్నదివిన్నట్లు చెప్పడానికి చదువుకున్న వాడెందుకండి? ఒట్టి కళ్ళూ, నోరూ ఉపయోగిస్తే చాలదు బుద్ధి ఉపయోగించాలి. వార్త చిత్రించినప్పుడు మీరు బుద్ధి ఉపయోగించినట్లు జ్ఞాపకముంటే చెప్పండి!"

"ఏదో నాకర్థంగాని భాషలో మాట్లాడుతోన్నట్లుంది."

"అదిగో అదే. మీకు వ్యవహార జ్ఞానం. విషయగ్రహణశక్తి లేవని బహిరంగంగా తెలుస్తోంది. ఇదిగో చూడండి, మీరు నిన్న తెచ్చిన వార్తను సరిదిద్ది ప్రకటించాం."

"నిన్న మద్రాసు నగరంలో పదిహేను సంవత్సరాల పిల్లవాడు రక్తపు చేతులతో పరుగెట్టుచుండగా పట్టణ పోలీసులు వెంబడించి పట్టుకొని అరెస్టుచేశారు. విచారణలో పిల్లవాడు హంతకుడు అని విశ్వసనీయంగా తేలిన కారణంగా స్థానిక మేజస్ట్రేటు ఆ పిల్లవానికి ఆరు మాసాలు శిక్ష విధించారు."

"ఇందులో వాస్తవం అనుపానానికైనా లేదుగదా! ..."

"చూశారా మరి మీరు తెచ్చిన వార్తనే కొద్ది మార్పులు చేయగా ఎంత హృదయరంజకమైన వార్తగా మారిపోయిందో!"

"పత్రిక ఆశయాల కోసరం వివిధ సంఘటనల వాస్తవికతకు రంగు పులమాలన్న మాట"

"ఇంత అభ్యుదయ పంథాలో మాట్లాడ్డం చేతనై కూడా వార్తలనిలా సృష్టించారంటే మీరు పనిబట్టి చేసినట్లు స్పష్టపడుతోంది."

"నాగరిక ప్రపంచానికి యిలాంటి అబద్ధపు వార్తల నందించడం భావ్యంకాదుసుమండీ!"

"మీరు మళ్ళీ అనాగరికంగా మాట్లాడుతున్నారు. పత్రికలలోవున్న వార్తలలోనుండి వాస్తవికతను అర్థం జేసుకోనే వింత గ్రహణశక్తి ప్రజలకు క్రిందటి ద్వితీయ ప్రపంచ సంగ్రామ సమయంలోనే అలవడి పోయింది. ఇప్పుడు మళ్ళీ ఆ పంథా మార్చి వున్నదున్నట్లు చిత్రించడం ప్రారంభిస్తే వార్తలను అపార్థం జేసుకుంటారు ప్రజలు. కాబట్టి ప్రజల అభిరుచుల ననుసరించి నడచుకోవడం పత్రికలవిధి. అలా నడుచుకుంటేనే పత్రికలు చిరస్థాయిగా వుండి నాలుగు డబ్బులు సంపాదించుకుంటాయి. మన ఉద్యోగాలకు స్థిరత్వం ఏర్పడుతుంది. "వార్తలపై విలేఖర్ల దృష్టి" అన్నది ప్రత్యేక కళ. మనం కళాకారులం కావాలి."

"అంటే దృష్టి కోణం మార్చుకుని విషయ గ్రహణం చెయ్యాలన్న మాట. ఒక వాస్తవిక వార్తనుండి పత్రికాదర్శం, ప్రభుత్వాజ్ఞా పరిపాలనా కలిపి తీసివేస్తే మిగిలే ప్రజావాంఛలు తీర్చగల వార్తలు ఏర్పడుతై. ఇంతేగా! అలాగే లెండి."

---

హాస్యమాడడంలో నా పద్ధతి ఏమిటంటే, నిజం చెప్పివేయడం. నిజం చెప్పడమంత హాస్యకరమైనది ప్రపంచంలో ఇంకేదీ లేదు.—బెర్నార్డ్ షా.

ఉద్యోగం నిమిత్తం చాలాసార్లు మా మామ గారూ నేనూ కలసి యమ్. ఎల్. ఏ. గారి ఇంటికి వెళ్ళవలసి వచ్చింది.

మా మామగారికి యమ్.ఎల్.ఏ.గారికివున్న బాంధవ్యాన్ని ఆధారంగా చూచుకొని శ్రీవారి అనుగ్రహదృష్టులు నామీద ప్రసరించినాయి. దాంతో నేనో పత్రికా విలేఖరిని కాగలిగాను. ప్రభుత్వవిధానాన్ని విమర్శించేవారు నాకు ఉద్యోగం యిప్పించడంలో కూడా కొంత యమ్.ఎల్.ఏ. గారికి స్వార్థ ముందంటారు. ఇంతకూ యీ విమర్శకు లనేదేమిదంటే రాబోవు ఎన్నికలలో 'పార్టీ ప్రచారానికీ, వ్యక్తిగత ప్రచారానికీ, నేను ఉపయోగపడతాననీ ఎన్నికలరోజులలో మా పత్రిక కేవలం ప్రచార గుణాలు కలిగివుంటుందనిన్నీ. నేను మాత్రం యీ విమర్శతో ఎంతమాత్రం ఏకీభవించను సుమండీ! ఎందుకంటే సమష్టి కుటుంబ జీవనంలో దగ్గర బంధువులకు ఓపినంత సాయం చెయ్యమని వ్రాసుంది. మరిలాంటి కుటుంబ యాజమాన్య బాధ్యతలు చక్క బెట్టుకుంటున్న చోటకూడా స్వార్థం అంటగట్టడం సబబు ఎలా అవుతుంది చెప్పండి?

ఆఫీసు ఫైల్సుకు తోలుబేగ్ యిచ్చారు పత్రికా సంపాదకులు. అసలు మామూలు ప్రకారం వారిచే జీతం డబ్బుల్లోంచే పైసరకులు కొనుక్కోవాలిట కాని యమ్.ఎల్.ఎ. గారి పర్సనల్ రికమన్డేషన్ లిస్టులో వాణ్ణి గనుక ఆ సూత్రం వర్తించలేదు.

"నిన్న మద్రాసునగరంలో పదిహేను సంవత్సరాల పిల్లవాడు గోళ్ళకు నెయిల్ పోలిష్ వేసుకొని వెడుతూంటే చేతికి రక్తమైందనే నెపంమీద పట్టణపోలీసు లాఅబ్బాయిని అరెస్టు జేశారు. దానికితోడు ఆ పిల్లవాని అరచేతిలో సుత్తికొడవలి ఆకారంలో విద్యారేఖ,ఆయుస్సురేఖ వుండడంచేత, ఎఱ్ఱని బొత్తాలు పెట్టుకున్న కారణంగా విప్లవ ప్రియుడై వుండవచ్చునని స్థానిక మెజిస్ట్రేటు ఆ పిల్లవానికి ఆరుమాసాలు శిక్ష విధించారు" అని వాస్తవంగా జరిగిన సంఘటనను ప్రకటనార్థమై సంపాదకని దగ్గరకు పట్టుకొని వెడితే వార్త చదివి వెకిలినవ్వు నవ్వేడు. అందులో నే చేసిన తప్పేమిటో తెలియక తటతటాయించాను. "మీకింకా విషయగ్రహణశక్తి పూర్తిగా అలవడలేదు" అన్నాడాయన నావంక జూచి. నాకర్థంగాక చేతులు నలుపుకున్నాను. "సరే లెండి రెండు రోజుల పాటు ప్రయత్నించండి తరువాత ఆలోచిద్దాం" అన్నారు సంపాదకులు. నేను ప్రయత్నం చెయ్యవలసిన దేమిటో బోధపడక ఆలోచించుకుంటూ మెల్లగా అవతలకు జారుకున్నాను.

వాస్తవికతను చిత్రించడంలో కృతార్థుడను కాలేకపోయా నేమోనని నా భయం. అందుచేత పూర్తిగా కండ్లారా చూచి జాగ్రత్తగా అర్థం చేసుకొన్న దృశ్యాలను మాత్రం వార్తలుగా తీసుకోవాలని నిర్ణయించుకొని నిలబడ్డచోటే నిలబడుతూ, చూచినవైపే చూస్తూ జాగ్రత్తగా విషయ గ్రహణం చెయ్యడం ప్రారంభించాను. నాకు దృష్టి దోషంగాని బధిరత్వంగాని లేవు. నేను చూచినది, విన్నది వాస్తవమని చెప్పగల ధైర్యంమాత్రం నాకున్నది. రెండవ వార్తను గ్రహించడంలో యీనా శక్తులన్నింటినీ కూడ గట్టుకొని లోపం లేకుండా ప్రయత్నించాను.

"పైగ్రామంలో కమ్యూనిస్టు దురంతాలను అరికట్టి తగురక్షణ నిచ్చేనిమిత్తం పోలీసువారు విచ్చేసియుండగా ఒక పేదకుటుంబంలో తిండి గింజల కొరతవల్ల యజమానురాలు వంటచేయని కారణంగా భార్యాభర్తల కేర్పడ్డ వాగ్యుద్ధం చివికి చివికి గాలివానై యజమానురాలు దెబ్బలు తినేదాకా వచ్చింది. ఈ అలికిడి విని వెంటనే పోలీసువారు గ్రహించి, కమ్యూనిస్టులు గ్రామంపైబడి దోపిడి చిక్కని పక్షంలో సాధించే నిమిత్తం గ్రామీణులను బాధించుచున్నారను నెపంపై ఆ యింటి యజమానిని అరెస్టు చేసిరి." అని వార్తను రెండవనాడు సంపాదకునకు చూపించగా ఆయన ఆమూలాగ్రంగా పరిశీలించి అట్టే నవ్వేశాడు. కాలేజీ డ్రామా రిహార్సల్సు జ్ఞాపకంవచ్చి కొంతవరకు నా విద్యార్థిజీవితాన్ని జ్ఞప్తికి తెచ్చుకొంటున్నాను. ఇంతలో "అలా వెఱ్ఱిగా చూస్తావేమిటయ్యా! లోపల పట్టణ విలేఖరి స్వామి వున్నాడు. ఆయనదగ్గరకు వెళ్లు వార్తల నెలా చిత్రించాలో నేర్పుతాడు" అన్నారు సంపా